విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 2 సెప్టెంబరు, 2024 8 పేజీలు

ముక్కంటి సేవలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ, పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, టీడీపీ నేత బాలాజీ పాల్గొన్నారు.

ప్రశాంతంగా యూపీఎస్సీ పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతిలో యూపీఎస్సీ నేషనల్ డిఫెన్స్ అకాడెమీ, నావల్ అకాడెమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ 2024 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 4:30 గంటల వరకు రెండు సెషన్లలో యూపీఎస్సీ నేషనల్ డిఫెన్స్ అకాడెమీ, నావల్ అకాడెమీ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. తిరుపతిలో నిర్వహించిన 2 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలకు 495 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం పేపర్ 1 పరీక్షకు 248 మంది 50.10శాతంగా, మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు 255 మంది 51.52 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అలాగే యూపీఎస్సీ కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ 2024 పరీక్షలు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు మూడు సెషన్లలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 326 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటి సెషన్లో 132 మంది 40.49 శాతం, రెండవ సెషన్లో 132 మంది 40.49 శతం, మూడవ సెషన్లో 75 మంది 41.44 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుంచి బందోబస్తు నడుమ సంబంధిత పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందని, అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు.

రైతుల సమస్యలను విస్మరించే ప్రభుత్వాలకు మనుగడ తప్పదు

ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల మునిరత్నం నాయుడు

విశాలాంధ్ర -చిత్తూరు : రైతు సమస్యలను విస్మరించే ప్రభుత్వాలకు మనగడం ఉండదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల మునిరత్నం నాయుడు హెచ్చరించారు రైతుల కోర్కెల దినోత్సవం సందర్భంగా ఆదివారం తవణంపల్లి మండలం అరగొండ బస్ బస్టాండ్ లో రైతు సంఘం జెండాను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిరత్నం నాయుడు మాట్లాడుతూ రైతేరాజు రైతే దేశానికి వెన్నుముక రైతులేనిదే రాజ్యం లేదు అనే నినాదం ఇచ్చినటువంటి పాలకులు రైతులను మరిచినారని ఆవేదన వ్యక్తం చేశారు నాటిబడా బాబులకైన కార్పోరేట్ల నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతు సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరల చట్టం తేవాలని,కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్‌చట్టం 2022ను ఉపసంహరించాలని. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్‌మీటర్లు బిగించే ప్రక్రియను రద్దు చేయాలని,జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో సహా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలని,ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు 20 వేలు సాగుసాయం తక్షణం అందించాలని రైతు రుణ విమోచనచట్టం తేవాలన్నారు. రైతుల రుణాలన్నింటిని ఒక పర్యాయం మాఫీ చేయాలని, రైతు అమరులపేరిట ఢిల్లీ సరిహద్దుల్లో స్మారక చిహ్నం నిర్మించాలని రైతులు, రైతుసంఘాల నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, పాడి రైతులకు మద్దతు ధర కల్పించి, కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలన్నారు. రాష్ట్రంలో సహకార రంగంలోని పాల డెయిరీలు, చక్కెర, నూలు మిల్లులను పునరుద్ధరించాలని,ఉపాధి హామీపథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టం రూపొందించాలని.గత ప్రభుత్వ హయాంలో దౌర్జన్యపూరితంగా స్వాధీనంచేసుకున్న భూమి లను తిరిగి వాస్తవ భూ యజమానులకు అప్పగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, ఏఐటియుసి నాయకులు గోపీనాథ్ మణి,దాసరి చంద్ర, రఘు, రైతులు కృష్ణయ్య, మునిస్వామి నాయుడు, సుబ్ర హ్మణ్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చిట్ సంస్థలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోల్

విశాలాంధ్ర -చిత్తూరు : చిట్స్‌లో పాల్గొనే ముందు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులు ఇతర ఆర్థిక అవసరాల కోసం కష్టపడి సంపాదించిన డబ్బును చిట్స్ వంటి రిజిస్ట్రేషన్ లేని, నియంత్రణ లేకపోయిన వ్యవస్థల్లో పెట్టకుండా ఉండాలని హెచ్చరించారుఅధిక లాభాల ఆశ చూపిస్తూ చీటీల పేరుతో మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి పథకాల్లో చేరితే వారు తమ సంపాదనను కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇలాంటి మోసాలకు గురైన ప్రజలు ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసి, వారి కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, దీని వల్ల వారిలో మానసిక ఒత్తిడులు, బాధలు పెరుగుతాయని చెప్పారు.అందువల్ల, ప్రజలు ఎప్పటికప్పుడు తగిన శ్రద్ధ తీసుకొని, రిజిస్ట్రేషన్ ప్రభుత్వం ద్వారా నియంత్రణ ఉన్న చీటి సంస్థలలోనే సభ్యత్వం తీసుకోవాలని, ఎవరికీ తమ కష్టార్జిత డబ్బును ఇచ్చేముందు పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఎస్పీ సూచించారు.

నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహి స్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత యాజమా న్యాలన్ని విధిగా ఈ ఉత్తర్వులు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి తగినన్ని లడ్డూలు

శ్రీవారి లడ్డూ ప్రసాదాలపై వదంతులు నమ్మవద్దు - టీటీడీ ఈవో శ్యామలరావు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఆదివారం ఈవో, అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఒక ఉచిత లడ్డూతో పాటు, తగినన్ని రూ.50/- లడ్డూ ప్రసాదాలు అందించడమే టీటీడీ లక్ష్యం అన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కొరకు నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్ళే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నా యని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొను గోలు చేస్తున్నారని తెలియజేశారు. కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు. అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్ళ, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ

2లో

బ్రాహ్మణ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తాం

పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : బ్రాహ్మణ సంక్షేమానికితన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. గంగవరం మండలం కీలపట్ల పంచాయితీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత శ్రీ కోనేటిరాయ స్వామిని ఎమ్మెల్యే స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం కీలపట్ల గ్రామంలోని అన్నం సొసైటీ కళ్యాణ మండపం నందు వార్షికోత్సవ కార్యక్రమానికి వారు హాజరు కాగా బ్రాహ్మణ సంఘం నాయకులు వారికి ఘనంగా స్వాగతం తెలియజేశారు. బ్రాహ్మణులు

విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్స్, బిగ్ టివి వారి ఆధ్వర్యంలో ఆదివారం కాటూరు లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పాల్గొని వారి ఆరోగ్య సంబంధమైన సలహాలను తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ విశ్వనాథనాయుడు మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలకు ఆరోగ్య అవగాహన ఎంతో అవసరం అని, వారికి కావాల్సిన ఆరోగ్య విషయంలో శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్స్ వారు చాలా రోజుల నుండి ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఎంజిఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుద్దూరుమయూర్ మాట్లాడుతూ ఎంజిఎం హాస్పిటల్స్ ప్రారంభించినప్పటి నుండి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, కాటూరు లో నిర్వహించిన వైద్య శిబిరానికి 150 మంది పాల్గొన్నారని, వారికి కావలసిన మందులు కూడా ఉచితంగా ఇచ్చామని తెలిపారు. అలాగే ఎంజిఎం హాస్పిటల్స్ నందు ఎన్టిఆర్ వైద్య సేవ ద్వారా అన్ని రకాల వైద్య సేవలు, ప్రముఖ ఇన్సూరెన్సు ల ద్వారా 24 గంటలు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో కలవని, ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. అలాగే వర్షాల ప్రభావంతో విష జ్వరాలు సోకే అవకాశం ఉందని, తగు జాగ్రత్త లు తీసుకొని అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. ఎంజిఎం హాస్పిటల్స్ నందు ఎన్టిఆర్ వైద్య సేవ ద్వారా స్త్రీ సంబంధిత ఆపరేషన్ లు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంజిఎం హాస్పిటల్స్ డాక్టర్ వివేక్ చైతన్య (గుండెవైద్య నిపుణులు), డాక్టర్ ఉమామహేశ్వర్ రావు (చిన్న పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ లక్ష్మి ప్రసన్న (స్త్రీ సంబంధిత వైద్య నిపుణులు), డాక్టర్ పవన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోడూరు బాలరాజు చౌకబారు వాఖ్యలను ఖండిస్తున్నాం

క్లస్టర్ ఇంచార్జ్ ఇలంగోవన్ రెడ్డి

విశాలాంధ్ర -పిచ్చాటూరు : నీతికి నిజాయితీకి మారుపేరైన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై అసత్య ఆరోపణలు చేస్తే అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని ఖబడ్దార్ కొండూరు బాలరాజు అని తీవ్రస్థాయిలో మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రస్తుత క్లస్టర్ ఇంచార్జ్ ఇలంగోవన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొండూరు బాలరాజు అనే వ్యక్తి ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ అతనిని పార్టీ నుండి బహిష్కరించాల్సిందిగా అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి దశాబ్దాలు తరబడి ఎలాంటి పదవులు లేకుండా నిస్వార్ధంగా పనిచేస్తున్న పలువురు నాయకులు ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఎక్కడో తమిళనాడులోని రెడిల్స్ లో ఉన్న నువ్వు స్వయం ప్రకటిత రాష్ట్ర పదవిని ఉందంటూ దబ్బులు ఉందన్న అహంకారంతో అన్ని తానేనని వివరించారు. అందరినీ కలుపుకొని పోవడంతో పాటు కూటమనేతలతో సఖ్యతగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పై రాద్ధాంతం చేస్తే చూస్తూ ఊరుకోమని తక్షణం ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే నియోజకవర్గంలో నిన్ను అడుగుపెట్టనివ్వమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్యేకు ఆరోగ్యం సరిలేనం దు వలన అల్లుడు జాన్ కెనడిని సహకారం అందిస్తున్నారు. ఏం నీ స్థానం ఆయన ఆక్రమించాడు అన్న దుగ్ద నీలాంటి వెన్నుపోటు గాళ్లు వెన్నంటి ఉండడం కన్నా విద్యావంతుడు, వి శ్వాస పాత్రుడైన కెనడీ ఉండడం ఎమ్మెల్యే కు మంచి విద్యావంతుడు, వి శ్వాస పాత్రుడైన కెనడీ ఉండడం ఎమ్మెల్యే కు మంచిది అన్నారు. కార్యక్రమంలో వాసు రెడ్డి, భక్త రెడ్డి, రవి పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణ సినీరంగంలో

యాభై వసంతాల సంబరాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: నందమూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడిగా అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలో ప్రతిభ చాటుతూ సినీ రంగంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగయ్య గారి పల్లికి చెందిన బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు అత్తులూరి నరేష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ నాయుడు అభిమానులకు ఆనందోత్సాల నడుమ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలయ్య బాబు తన తండ్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తో సమతుల్యంగా మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికై నందమూరి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నారన్నారు. బాలయ్య బాబు అభిమానిగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బాలయ్య మొదటిసారిగా 14000 తర్వాత 16 వేల ఓట్లు, 32 వేల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి ప్రత్యేక ఘనత సాధించటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆయన రికార్డును ఎవరు ఛేదించలేరన్నారు. 109 చిత్రాల్లో 128 మంది హీరోయిన్లతో నటించారని బాలయ్య నటించిన 57 చిత్రాలు వంద రోజులు, 17 చిత్రాలు 175 రోజులు, 9 చిత్రాలు 360 రోజులు, రెండు చిత్రాలు 500 రోజులు ప్రదర్శించబడినట్లు తెలిపారు. రామాయణం పౌరాణికం జానపద చిత్రాలలో అనేక పాత్రలలో నటించిన బాలయ్య బాబు బయోపిక్ చిత్రంలో నటించిన ఒకే ఒక్క హీరోగా పేరుందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు లక్ష్మణ రెడ్డి, ఈశ్వర్ రాయల్, బాబు, మునిరాజ నాయుడు, ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 02 జన్మదిన వేడుకలను ఒక రోజు ముందుగా కేబీజి ప్యాలెస్ నందు ఆదివారం సెప్టెంబర్ 01 న జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తిరుపతి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కేబి గురుదేవ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ గా,జనసేన శ్రీను, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్ తదితర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని,రక్తదానం చేశారు.శ్రీ వెంకట సాయి (ఎస్, ఈ, ఎస్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ హరికుమార్ రెడ్డి, బాలచంద్ర నాయుడు, రఘునాథ్, మంజుల, కల్పన, లియాకత్ అలీ, మారేయ్యా, వెంకటేష్ టీం. నిర్వహించిన రక్త దాన శిబిరంలో సుమారుగా 70 మంది పైగా పాల్గొన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరం కు విశేష స్పందనకు132 మంది కంటి పరీక్షలు చేసుకోగా 18 ఆపరేషన్ కొరకు వెళ్లగా,47 మందికి కంటి అద్దాలకు నమోదు చేసుకున్నారు. మిగిలిన వారిలో కొందరు మరోసందర్భంలో కంటి ఆపరేషన్ లు చేసుకుంటామనగ, పలువురు చిన్నారులు కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఎంఎన్ఐ హాస్పిటల్ ప్రయివేట్ లిమిటెడ్ వారి బృందం.చేత క్యాంపు మేనేజర్ దివాకర్, క్యాంపు అసిస్టెంట్ జోసెఫ్, క్యాంపు చీఫ్ యం ఆప్తమ్ శెన్బగదేవి, బి. ఆప్తం మాతేష్, మోహన్, సోనియా, సెంతిల్, కృష్ణన్, క్యాంపు డ్రైవర్స్ సుకుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథి తిరుపతి జిల్లా జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్, కే బి గురుదేవ్ పాల్గొన్నారు. కిరణ్ రాయల్ కు జనసేన యువ నాయకులను పరిచయం చేసి,పార్టీలో చేరిన వారికి కండువా కప్పి జనసేన లోకి స్వాగతించారు.జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొని, రాష్ట్ర అభివృద్ధి కోసం జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డిఏ) కూటమి ఏర్పాట్లలో కీలక భూమిక పోషించి, ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి తన లక్ష్యం కోసం తగ్గి, నెగ్గాడని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం జనసేన నాయకులు కృత నిశ్చయముతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి,దాన్ని చెట్టు చేసే బాధ్యత తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు,ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొన్నారు.ప్రత్యేక కార్యక్రమంగా కాంబాకం గ్రామానికి చెందిన మణి ముద్దు యూట్యూబ్ వారిచే ప్రత్యేక కోలాటం,జనసేన పాటలు, పవన్ కళ్యాణ్, చిరంజీవి సినిమా పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. కిరణ్ రాయల్, కే బి గురుదేవ్ చేతుల మీదుగా, జనసేన నాయకులు యూ ట్యూబ్ వారి బృందను ఘనంగా సత్కరించారు.వీరిని అందరూ ప్రోత్సహించాలని తడ శ్రీను జనసేన యువ నాయకులకు పిలుపునిచ్చారు.టాలెంట్ ను ప్రోత్సహించడంలో జనసేన ముందు వరుసలో ఉంటుందని అన్నారు. రక్త దాతలకు జనసేన నుండి కృతజ్ఞతలు తెలిపారు.

నందమూరి బాలకృష్ణ అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర -కుప్పం : ఎన్.బి.కె 2 ఎన్.టి.ఆర్ సేవ సంస్థ అధ్యక్షులు కె.లీలా వినోద్ తరుపున నందమూరి బాలయ్య సినిమా రంగుల ప్రపం చంలో అడుగుపెట్టి 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా కుప్పంలో బాలయ్య అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కుప్పం లక్ష్మీ థియేటర్లో పని చేస్తున్న వర్కర్స్ కి బట్టలు డొనేట్ చేసారు. అనంతరం కేక్ కటింగ్ చేసి నందమూరి అభిమానులు స్వీట్లను ఒకరికొకరుపంచుకొని ఆనం దాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి కుటుంబ అభిమానులు వెంకీ, హరికృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

పింఛనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలమనేరు : సర్వీస్ పెన్షనర్లు కుటుంబ పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం ఎన్ సోమ చంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నాగభూషణం అధ్యక్షతన పెన్షనర్ల సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ కార్డులు పొందడానికి దరఖాస్తు చేసే వెబ్సైట్ ఎప్పుడు పనిచేయడం లేదని ఫిర్యాదులు విభాగం 104 కు ఫోన్ చేస్తే స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, క్రిష్ణప్ప, దొరస్వామి, జగదీశ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనకు 30 సంవత్సరాలు

విశాలాంధ్ర- గుడిపాల : గుడిపాల మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ ఆదివారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశం కార్యకర్తలు, రాజకీయం అంటే ప్రజల ఆశలు ఆకాంక్షలు తీర్చడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనమని ఆయన నిరూపించారు. సాధారణమైన జీవితాన్ని గడుపుతూ అసాధారణమైన ఆలోచనలు చేస్తూ ప్రపంచం మొత్తాన్ని రాష్ట్రం వైపు చూసేలా చేశారు. దేశ విదేశాల్లో తెలుగువారి సత్తార్ ఎలా చేశారు ఇంట్లో ఉన్న మహిళలను ఆర్థిక శక్తిగా మార్చారు ఆయన ఎవరో కాదు రాజకీయాలు అవిశ్రాంత పోరాట యోధుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయుడు, యోగానంద నాయుడు, గుణశేఖర్ నాయుడు, శివారెడ్డి, శేఖర్ నాయుడు, కిట్టు తదితరులు పాల్గొని చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి తగినన్ని లడ్డూలు

(మొదటి పేజీ తరువాయి) ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు కూడా లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు. తిరుమల లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహించే కార్పొరేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ద్వారా టీటీడీ ఐటి వ్యవస్థ సహకారంతో గత 3 రోజులుగా, భక్తుల ఆధార్ కార్డు నమోదుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు, దర్శనం చేసుకోని వారు ఎన్ని లడ్డూలు తీసుకుంటున్నారు, తదితర విషయాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సివిఎస్ఓ, జిల్లా ఎస్పీతో సంప్రదించి లడ్డూ దళారులను గుర్తించినట్లు తెలిపారు.కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.

బ్రాహ్మణ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి) ఎదుర్కొంటున్న సమస్యలు, ఆలయాలలో ధూపదీప నైవేద్యాలతో పాటు అర్చకులకు అందుతున్న గౌరవ వేతనం తదితర అంశాలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించి పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. తదనంతరం మాట్లాడిన ఆయన... బ్రాహ్మణ సంక్షేమానికితన వంతు కృషి చేస్తానని, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారిని ఆదుకోవాలనే ఆలోచన చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. స్థానికంగా బ్రాహ్మణ సంఘ సభ్యులకు తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బ్రాహ్మణ సంఘ అభ్యున్నతికి తోడ్పడి విశేష సేవలు అందించిన బ్రాహ్మణ పెద్దలను ఆయన చేతుల మీదుగా సన్మానించారు. అదేవిధంగా అన్నం సొసైటీ కళ్యాణ మండపానికి సహకరించిన దాతలను సైతం ఆయన దుస్సాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కిషోర్, చంద్రమౌళి, వైకె రెడ్డప్ప లతో పాటు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడు, ప్రతాపరెడ్డి, ప్రసాద్ నాయుడు, వేణు, రాము, రవిలతో పాటు పట్టణ నాయకులు కుట్టి, గిరిబాబు, మదన్, శ్రీధర్ ఉన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం : తిరుపతి చెన్నారెడ్డి కాలనీ కి చెందిన బి దేవి వరప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా రాస్పుద్దాశ్రమం నందు ఆదివారం అన్నదానం,పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తండ్రి బి ఈశ్వర్, తల్లి బాల భారతి, కిషోర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు పుట్టినరోజు కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలాంటి పుట్టినరోజుకార్యక్రమాన్ని ప్రతి ఏడాది వృద్ధాశ్రమంలో జరుపుకోవడం జరుగుతుందని, అదేవిధంగా వృద్ధాశ్రమంకు తమ వంతు అభివృద్ధికి కృషి చేస్తామని దేవి వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపర్యవేక్షకులు ప్రకాష్,వృద్ధులు పాల్గొన్నారు.

వీధి లైట్లకు మరమత్తులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మున్సిపాలిటీ పరిధిలోని వీధి లైట్లకు ఆదివారం మరమ్మతులు చేపట్టారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గడిపూడి విజయ్ కుమార్ సూచన మేరకు ప్రతి కరెంటు పోలుకు లైట్లు ఉండాలనే ఉద్దేశంతో శ్రీకాళహస్తి మున్సిపాలిటీలోని మొదటి వార్డు వి.ఎం.పల్లిలో, జైహింద్ పురంలో, కాగితాల అరుంధతి వాడలో వీధి లైట్లకు మరమతులు చేపట్టారు. రిపేరు ఉన్న లైట్లు స్థానంలో నూతన లైట్లు అమర్చారు. ఈసందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ ఇన్‌ఛార్జి కూలీ సన్ని, వెంకయ్య బాబు, పసల రామకృష్ణ, లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారు ప్రత్యేక ప్రతిభావంతులకు, పేదవారికి 156వ నెల ఉచిత నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. హెల్పింగ్‌హ్యాండ్ సంస్థ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో 156వ ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ ప్రత్యేక ప్రతిభావంతులకు,పేదవారికి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ మాట్లాడుతూ ఇన్ని నెలలు ఈ సంస్థ పేదవారికి, ప్రత్యేక ప్రతిభావంతులకు అందించడం, దీనిలో మేము భాగస్వామి అవ్వడం మరింత సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేశ్వరరావు, సంస్థ అధిపతి మునీర్ భాష, సంస్థ సభ్యులు హరి, ఢిల్లీ, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర -రొంపిచర్ల: రొంపిచర్ల మండలంలో కొత్తగా నియమితులైన మండల రెవెన్యూ అధికారి కిరణ్ పంచాయతీలోని వీఆర్వోలతో కలిసి ఆదివారం ఉదయం నుంచి మండలంలోని అన్ని రేషన్ దుకాణాలను తనిఖీ రేషన్ కార్డుదారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో, తెలుసుకొని ఏదైనా సమస్యలను తెలియజేయగలరన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే జేవీవీ లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజల్లో నెలకొన్న మూఢ విశ్వాసాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సమితి జిల్లా కార్యదర్శి రెడ్డప్ప అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఆదివారం జన విజ్ఞాన వేదిక జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్లీనరీ సమావేశాలపై సమీక్ష, పురోగతిపై చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణ పై ప్రణాళిక రచించారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డప్ప మాట్లాడుతూ... సమాజంలో నెలకొన్న సామాజిక అంతరాలు, మూఢ విశ్వాసాలను తొలగించేందుకు జన విజ్ఞాన వేదిక రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. అంతేకాకుండా పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా పిల్లలకు చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం చెకుముఖి టాలెంట్ టెస్ట్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, గ్రామీణ శాస్త్రవేత్త చంద్రశేఖర్, జేవీవీ జిల్లా నాయకులు ఎస్ ఎం షరీఫ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, చెంగయ్య, కుప్పస్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలి: ఎస్టీయూ

కలెక్టరేట్ ఎదుట టీచర్లు నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు: పాత పింఛన్ విధానం పునరుద్ధరణ తప్ప, ఏ విధానాన్ని తమ పైన రుద్దడానికి ప్రయత్నించొద్దని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్.టి.యు) చిత్తూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది రాష్ట్రోపాధ్యాయ సంఘం, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు, ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, బోడె మోహన్ యాదవ్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ విధానానికి, యుపిఎస్ అనే ముసుగు వేసి అమలుచేయాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఉద్యోగుల జీవన భద్రతకు గొడ్డలిపెట్టులా మారిన నూతన పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని శాశ్వతంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పొందడం బిక్ష కాదని, ఉద్యోగి హక్కని సుప్రీంకోర్టు విస్పష్టంగా పేర్కొన్నప్పటికీ తద్విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లు కూడా పదవిలో ఉండని రాజకీయ నాయకులకు పెన్షన్ ఇచ్చేటప్పుడు, మూడు నాలుగు దశాబ్దాలు ఉద్యోగం చేసిన వారికి గౌరవప్రదమైన పెన్షన్ లేదనడం దారుణమని విమర్శించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేంతవరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గంటా మోహన్, జగన్మోహన్ రెడ్డి పురుషోత్తం జనార్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, యువరాజు, చంద్రన్, చిట్టిబాబు, నరేంద్ర, చైతన్య, కిషోర్, సుబ్రమణ్యం పిళ్ళై, బాబురెడ్డి, సుబ్రమణ్యం,గణేష్ ,గుణ శేఖర్, లక్ష్మీపతి, ఢిల్లిబాబు, కోదండయ్య,చంద్ర, రవి, కమలాపతి, సురేష్, హరీష్, మధు, పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆదివారం పర్యావరణ పరిరక్షణ పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. శ్రీకాళ హస్తి మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ పోటీలో పాఠశాల స్థాయిలో ముగ్గురు జూనియర్లు, ముగ్గురు సీనియర్లను ఎంపిక చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి డీయస్పీ నరసింహామూర్తి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యంగ్ ఎంప్లాయిస్ సర్వీస్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణ అనే అంశాన్ని విద్యార్థులకు ఇవ్వడం దానిపైన చిత్రలేఖన పోటీలను నిర్వహించడం చాలా ఆనందదాయకం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ఎం. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సభ్యులు నారాయణ, షేక్ షరీఫ్, శ్రీనివాసులు, అంజయ్య, చంద్రకాంత్, రాజశేఖర్, రమణ, సాయి, ప్రదీప్ కుమార్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు నేడు జన్మదిన సుభసంధర్భంగా జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నాగలాపురంలో జరిగిన రక్తదాన శిబిరం జరిగింది. పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్.తిరుమలై రెడ్డి ని శాలువతో సన్మానించిన నియోజకవర్గ జనసేన అధ్యక్షులు లావణ్య కుమార్,నాగలాపురం మండల జనసేన అధ్యక్షులు మణి,పిచ్చాటూరు మండల జనసేన అధ్యక్షులు దేవ ప్రశాంత్ మరియు నియోజకవర్గ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యకలాపానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర - నాయుడుపేట : నేడుమాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించేందుకు, సూళ్లూరుపేట మాజీశాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఏర్పాట్లు చేస్తున్నారు.పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు స్తబ్దుగా ఉన్నారు. వారిలో జోష్ నింపడానికి సంజీవయ్య తన ప్రయోజనాలను ముమ్మరం చేస్తున్నారు.పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా సంజీవయ్య అడుగులు వేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి పార్టీ కార్యకర్తలకు భరోసా ఇవ్వాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు పార్టీని వాడుకుని,చివరిదశలో పార్టీకి పంగనామం పెట్టిన నాయకులను దూరంగా ఉంచాలని రాజశేఖర్ రెడ్డి అభిమానులు కోరుతున్నారు. సంజీవయ్య చేస్తున్న ప్రయత్నాల సఫలీకృతమై పార్టీ బలోపేతం కావాలని, సగటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని కోరుకుంటున్నారు..

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జిల్లా వైద్యఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా అవగాహన కల్పిస్తూ 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ తిరుపతి అధికారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలిపిరి రోడ్డులోని భారతీయ విద్యాభవన్ నుంచి టాటా కాన్సర్ ఆసుపత్రి వరకు, తిరిగి భారతీయ విద్యాభవన్, అలిపిరి రోడ్ వరకు జరిగింది. కార్యక్రమంలో 17 నుంచి 25 సంవత్సరాల లోపు వారు పురుషులు, స్త్రీలు, ట్రాన్స్‌జండర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.7000, రెండవ బహుమతి రూ.4000 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో పాస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది.

ఉద్యోగ భద్రత కల్పించండి

ప్రభుత్వ మద్యంషాపుల సిబ్బంది

విశాలాంధ్ర-కోట: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సూపర్వైజర్లు,సేల్స్ మాన్, సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేసే సిబ్బంది ఆదివారం నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీబొమ్మసెంటర్ నుండి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ చేశారు.అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్‌గా తమను నియమించిందని అయితే త్వరలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ప్రైవేట్ వారికి అప్ప గించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయని ఈ క్రమంలో తమకు అందులో తమకు ఉపాధి కల్పించాలని లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, గూడూరు శాసనసభ్యుడు పాశం సునీల్ కుమార్ దీనిపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎర్రచందనం కోసం

అడవిలోకి చొరబడుతున్న ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి: కడప జిల్లా పత్తూరు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం కోసం అడవిలోకి చొరబడుతున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్సు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కే.సురేష్ బాబు, విష్ణువర్ధన్ కుమార్ టీమ్‌లు ఆదివారం తెల్లవారు జామున కడప జిల్లా ప్రొద్దుటూరు రేంజిలోని పత్తూరు అటవీ పరిధిలో కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. వీరు నాగేశ్వర కోన చేరుకునే సరికి అక్కడ అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వారిని చుట్టుముట్టగా పారిపోయే ప్రయత్నం చేశారు. వీరిని అదుపులోకి తీసుకుని, విచారించగా వీరి వద్ద రెండు పిడిలేని ఇనుప గొడ్డళ్లు లభించాయి. వీరిని ప్రశ్నించగా ఎర్రచందనం కోసం అడవుల్లోకి వెళుతున్నట్లు అంగీకరించారు. వీరిని తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన వారుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించి కేసు నమోదు చేశారు. టాస్క్ ఫోర్సు సీఐ ఎం.సురేష్ కుమార్ విచారించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగుల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలో ఆశాజ్యోతి దివ్యాంగుల సేవ సంఘం కార్యాలయంలో ఆదివారం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల హక్కుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ములో సకలాంగుల కంటే వికలాంగులకు ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని వివరించారు. హక్కుల సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని హక్కులను ప్రశ్నిస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పోటీ సమాజంలో సకలాంగులతో సమానంగా వికలాంగులు పోటీపడి హైటెక్నాలజీతో ముందంజలో ఉన్నారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ సబ్సిడీ పథకాలు విడుదల చేస్తున్నప్పటికీ వాటిలో అతి తక్కువ మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారని అలా కాకుండా ప్రభుత్వాలు ద్వారా విడుదలయ్య పథకాలను పూర్తిస్థాయిలో అందుకోవాలంటే ఐక్యమత్యం గా ఉండాలన్నారు. కొన్ని చోట్ల వికలాంగుల్లోనే దళారులు ఉన్నారని వారి మాయమాటల ను నమ్మి మోసపోకుండా మెలుకువలు పాటించాలన్నారు. దివ్యాం గులు అంగవైకల్యం కలిగి ఉంటారే తప్ప వారికి మంచి హృదయం, త్యాగం, ఆప్యాయత అనురాగాలు, పుష్కలంగా ఉంటుందని, వికలాంగత్వాన్ని మనసులో పెట్టుకోకుండా ధైర్యముతో జీవించాలన్నారు. భవిష్యత్తులో ఆశాజ్యోతి దివ్యాం గుల సంగం చేసే కార్యక్రమాలు, పోరాటాల్లో జాతీయ మానవ హక్కుల సంస్థ పాల్గొని వారి హక్కుల కోసం పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుబ్బమ్మ, కోశాధికారి హరికృష్ణ, గోవిందు, సుజాత, పర్వాన్ బి.రామానా యుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.

రాయలసీమలో జనసేన పార్టీని విస్తరింప చేయాలి

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: రాయలసీమలోని ప్రతి నియోజకవర్గంలో జనసేన పార్టీని విస్తరింప చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర దశ,దిశను నిర్దేశించే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు. జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలు తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో వేడుకగా జరిగాయి. జనసేన నాయకులు పూసా మాధవ రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో ఎక్కువ మందిని చేర్పించిన వారికి షీల్డ్ ఇచ్చి సన్మానించారు. ఆరణి మదన్ మోహన్ 1,047 మందిని చేర్పించి మొదటి స్థానంలో నిలవగా ఆయన స్థానంలో ఆరణి శివకుమార్ షీల్డ్ అందుకున్నారు. దినేష్ జైన్ 1,011 మందని చేర్పి రెండో స్థానంలో రిటైర్డ్ తహశీల్దార్ నరసింహులు నాయుడు 771 మందిని చేర్పించి మూడోస్థానంలో 522 మందిని చేర్పించి ఆముదాల వెంకటేష్ రాయల్ నాలుగో స్థానంలో 505 మందిని పార్టీలో చేర్పించి పూసా మాధవ రావు ఐదో స్థానంలో నిలిచి ఎమ్మెల్యే నుంచి షీల్డ్ అందుకున్నారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాయలసీమలో తిరుపతి మొదటి స్థానంలో నిలివడం వెనుక జనసైనికుల పట్టుదల సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత ఏడాది 4,954 మంది జనసేన సభ్యత్వం తిరుపతి నుంచి తీసుకుంటే ఈ ఏడాది 16,011 మంది సభ్యత్వం తీసుకున్నారు. రాయలసీమలోని అన్ని నియోజకవర్గాలకు జనసేన పార్టీని విస్తరింప చేయాలని ఆయన జనశ్రేణులను కోరారు. జనసేన పార్టీ ఆవిర్భావం తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని ఆయన వివరించారు. 2019లో ఒక సీటు గెలిచిన జనసేన 2024లో పోటీచేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను గెలిచి దేశ ఎన్నికల చరిత్రలో ఒక రికార్డ్ నెలకొల్పిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, ఆరణి శివ కుమార్, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, ముక్కు సత్యవంతుడు, నైనార్ శ్రీనివాస్, కార్పోరేటర్ సత్యనారాయణ, రాజేష్ ఆచ్చారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ అభిమానుల రక్తదానం

విశాలాంధ్ర-వెంకటగిరి: అభిమానులు, వెంకటగిరి పుర ప్రజలు, పాల్గొని వారి రక్తాన్ని ఇతరులకు ఉపయోగపడే విధంగా దానం చేయడం జరిగింది. అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న అన్న సందేశాన్ని ఇస్తూ రాబోయే రోజుల్లో యువతీ యువకులు ఎక్కడ రక్తదాన శిబిరాలు నిర్వహించిన మీ రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు అవ్వాలని కోరుకుంటున్నామని తెలియ జేశారు ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన సందర్భంగా వెంకటగిరి ప్రజల ద్వారా అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అవరోధించాలని 2029లో జనసైనికులు కలగా మిగిలిన ఆంధ్ర రాష్ట్ర సీఎం గా చూడాలని జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, కోరుకుంటున్నాము. ఈ రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డక్కిలి మండల అధ్యక్షుడు నల్ల బోలు సాయి, ఆయన ఆధ్వర్యంలో డక్కిలు యువత పాల్గొన్నారు. వెంకటగిరి టౌన్ ఉపాధ్యక్షుడు చావాలి కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శులు, సూరాయపాలెం శేఖర్, యంబాని ముని చంద్ర, పృధ్విరాజ్, మైనార్టీ నాయకుడు ఎస్కే రిజ్వానా భాష, పట్టణ కార్యదర్శి భాను కుమార్, సంయుక్త కార్యదర్శి కంచి లక్కీ, జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

11వ వార్డులో సిపిఐ శాఖ సమావేశం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి టౌన్ లోని 11వ వార్డు మందరిలో దాస్ అధ్యక్షున శాఖా సమావేశం జరిగినది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణ పాల్గొని శాఖ సమావేశం తీసుకొని సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను సంబంధాలుగా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తీర్మానం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాడు బాలకృష్ణ శాఖ అధ్య క్షులు దాస్ తులసమ్మ మరియు ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి జై కృష్ణ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాక బ్రహ్మోత్సవాలకు

ఎమ్మెల్యే అమర్‌కు ప్రత్యేక ఆహ్వానం

విశాలాంధ్ర-పలమనేరు: పూతలపట్టు నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డిను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆ మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ మరియు ఆలయ ఈవో గురుప్రసాద్ తదితరులు ఆదివారం వారి స్వగృహానికి విచ్చేసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 7 నుంచి 27 వరకు జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆహ్వాన పత్రికను అమర్నాథ్ రెడ్డి దంపతులకు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, కాణిపాక ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, మాజీ సర్పంచ్ మధు, పట్నం గోపి యాదవ్, యాదమరి సుభాష్ నాయుడు తదితరులు ఉన్నారు.

కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆదర్శ పాఠశాలలో చనిపోయిన 21 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని ఏపిఎంఎస్ ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఏపీఎంఎస్ ఎస్‌టియు జిల్లా కార్యవర్గ సమావేశం తిరుపతి జిల్లా అధ్యక్షులు వి.హరి అధ్యక్షతన శ్రీకాళహస్తిలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీఎంఎస్ ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఆదర్శ పాఠశాలలో చనిపోయిన 21 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామ కాల చేపట్టి వారిని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మునిరత్నం మాట్లాడుతూ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా ఏపీఎంఎస్ ఎస్టియు జిల్లా అధ్యక్షులుగా మరోసారి వి.హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా జనరల్ సెక్రెటరీగా రవి ఎన్నికయ్యారు. జిల్లా ట్రెజరర్‌గా పి.విజయకుమార్, జిల్లా మహిళా అధ్యక్షు రాలుగా సిహెచ్.సుమలత, మహిళా సెక్రెటరీగా డి.కె.సంగీత, మహిళా ట్రెజరర్‌గా వాసంతి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆర్.అన్నయ్య, ఎం.రూప, పి.ఆర్.సుమిత్ర దేవి, జాయింట్ సెక్రెటరీగా దిలీప్‌కుమార్, కిషోర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు వి.హరి మాట్లాడుతూ టీజీటి తెలుగు పోస్టును పీజీటీ తెలుగుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.మోహన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలతో ఉపాధి పనులు

విశాలాంధ్ర-బాలాయపల్లి: గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు పనులు కోసం వలసలు పోకుండా స్థానికంగా పనులు కల్పించాలని ఉద్దేశం తో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పనులలో యంత్రాలను వినియోగిస్తున్న కల్లుండి కళ్ళు లేని కబోదుల్ల ఉపాధి అధికారులు వ్యవహరిచడం పై పలు రకాల విమర్శలు వెలువెత్తుతున్నాయి. మండలం లోని మన్నూరు గ్రామం లో సీనియర్ మేట్ కనుసన్నుల్లో ఉపాధి పనులు యంత్రాలతో చేపట్టారు. మిని అమృత సరోవర్ పనులను ఉపాధి కూలీలతో చేపట్టేందుకు వర్క్ ఐడి నెంబర్ 191850200044892లో తొమ్మిది లక్షల యాభై వేలు రూపాయలు తో నిధులు మంజూరు చేశారు. కూలీలతో చేపట్టాల్సిన పనులు ను ఆదివారం పట్టపగలు యంత్రాలతో చేపట్టారు. కొత్త గా ఏర్పాటు చేసిన సీనియర్ మేట్ కను సన్నల్లో పనులు జరిగాయని ఉపాధి కూలీలు వాపోతున్నారు. యంత్రాలతో పనులు చేపట్టడం ద్వారా తమకు పనులు దొరకని పరిస్థితి నెలకుంటుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు పనులు కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

సమ్మర్ స్టోరీస్ ట్యాంక్ ని పరిశీలించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: త్వరలో జాతర సందర్భంగా అధికారులం దరితో కలిసి సమ్మర్ స్టోరేజ్‌ను పరిశీలించిన వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ వెంకటగిరిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును అధికారులతో కలిసి పరిశీలించి, మౌలిక వసతుల గురించి, సమ్మర్ స్టోరేజ్ నందు ఉన్నటువంటి యంత్రముల మరమ్మతుల గురించి తెలుసుకొని, వాటిని త్వరితగతిన మరమ్మతులు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించిన వెంకటగిరి శాసనస భ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది,వెంకటగిరి పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు జరిగిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డా నెలవల విజయశ్రీ మరియు జనసేన సూళ్లూరుపేట అధ్యక్షులు ఉయ్యాల ప్రవీణ్ రక్తదానశిభిరం నందు పాల్గొని, అనంతరం భారీ కేక్ కట్ చేశారు. పై కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యురాలు మాట్లాడుతూ అధికారం వచ్చిన కొద్దిరోజులలోనే పవన్ కళ్యాణ్ తన పరిపాలన దక్షత చూపించారని, దానిలో భాగంగా మన్నారుపోలూరు రోడ్డు మరమ్మతులు చేయించారని తెలియచేసారు, అదేవిధంగా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పప్పు మాధవ నాయుడు, చిట్టేటి పెరుమాళ్ళు, రాజసులోచనమ్మ, జనసేన నాయకులు ఆవుల రమణ, మా భాష, నక్క హరిబాబు, శ్రీహరికోట జగదీశ్, కోటి యాదవ్ పాల్గొన్నారు, వీరితోపాటు తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ సమీపంలోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్లో నెల్లూరు వసంత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిట్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు రోగులను పరీక్షించి గర్భవతులకు స్కానింగ్ మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్యాద్రి మాట్లాడుతూ వసంత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్, రిట్స్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని వంద మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ విజయ, సంపత్ కుమార్, సురేష్, సురేంద్ర, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డిఎస్పిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్రవ-వెంకటగిరి: గూడూరు డివిజన్ డిఎస్పీగా నూతనంగా బాధితులు చేపట్టిన వివి రమణ కుమార్ ను కలిసిన తిరుపతి,నెల్లూరు జిల్లాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి పల్లిపాటి జోసెఫ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంగళపూరి సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గూడూరు డివిజన్ లో ఉన్న పేద,మధ్యతరగతి సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులను నిలువునా దోచుకుంటున్న గ్యాస్ ఏజెన్సీ

- ఒక్కో సిలిండర్‌పై రూ.41 అదనపు వసూలు
- గోడౌను వద్దకు వెళ్లి సిలిండర్ తెచ్చుకున్నా అదనపు సొమ్ము చెల్లించాల్సిందే
- ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారులు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని వంటగ్యాస్ సరఫరా చేసే గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులను నిలువుగా దోచుకుంటూ, గ్యాస్ సక్రమంగా సరఫరా చేయకుండా ఇష్టారాజంగా వ్యవహరిస్తోంది. మండలంలో కేవలం ఒక ఏజెన్సీ మాత్రమే ఉండడంతో వినియోగదారులు గత్యంతరం లేని పరిస్థితుల్లో గ్యాస్ కష్టాలను అనుభవిస్తున్నారు. గృహ అవసరాలకు వినియోగించే ఒక్కొక్క సిలిండర్ పై 41 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్యాస్‌ను సకాలంలో, సక్రమంగా పంపిణీ చేయడం లేదు. సిలిండర్లను ఆన్ లైన్ లో బుక్ చేసుకుని డబ్బు చెల్లించిన వినియోగదారులకు సిలిండర్ సక్రమంగా పంపిణీ చేయకుండా చుక్కలు చూపిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క ప్రాంతానికి నెల రోజులకు కూడా పంపిణీ చేయకపోవడంతో కావాల్సిన వారు ఆటోలను బాడుగకు తీసుకొని గ్యాస్ గోడౌన్ వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్యాస్ కి చెల్లించే డబ్బులే కాకుండా ఆటో బాడుగ సైతం అదనంగా భరిస్తూ పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు . ప్రభుత్వం నిర్ణయించిన గ్యాస్ సిలిండర్ ధర 839 రూపాయలు ఇందులోనే గ్యాస్ ఏజెన్సీలకు ప్రభుత్వం కమిషన్ చెల్లిస్తుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఏడు కిలోమీటర్ల వరకు ఎటువంటి అదనపు డబ్బులు వసూలు చేయకుండా ప్రభుత్వ ధర కే గ్యాస్ డోర్ డెలివరీ ఇవ్వాల్సి ఉంది. అయితే పాకాల గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ ను 880 రూపాయలకు విక్రయిస్తున్నారు . వీటికి సరైన రసీదులు సైతం ఇవ్వడం లేదు. గ్యాస్ గోడౌన్ వద్దకు వెళ్లి సిలిండర్ తీసుకున్నా 880 రూపాయలు చెల్లించాల్సిందేనని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క సిలిండర్ పై 41 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారులను తీవ్రంగా మోసం చేసి లక్షల రూపాయల సొమ్ములను అక్రమంగా సంపాదిస్తున్నారు. గ్యాస్ ను సంస్థకు చెందిన వాహనాలలో నే సంస్థకు చెందిన సిబ్బందిచే వినియోగదారుల ఇళ్ల వద్దకే పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ అలా కాకుండా బాడుగ ఆటోలలో రవాణా చేస్తుండడంతో వారు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తాము ఆటో ఆపిన స్థలం వద్దకే వచ్చి సిలిండర్లు తీసుకోవాలంటూ షరతులు విధిస్తున్నారు. ప్రశ్నించిన వినియోగదారులతో ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే వద్దు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,గట్టిగా ప్రశ్నిస్తే గ్యాస్ ఆఫీసుకు వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. సిలిండర్ల బరువులో సైతం తేడా ఉంటోందని గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ 14.5 కేజీల బరువు ఉండాల్సి ఉండగా తూకంలో సైతం తేడా ఉందన్న ఆరోపణలు న్నాయి. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ సతమతమవుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు దీనిపై స్పందించి నిర్ణీత ధరకే, సకాలంలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

టిడిపి మండలాధ్యక్షుడికి పరామర్శ

విశాలాంధ్ర-చిల్లకూరు: తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు ఉఛ్చూరు వెంకటేశ్వర్‌రెడ్డి ఇటీవల తిరుపతి లో నేత్రచికిత్స పొంది, తిప్పగుంటపాళెం గ్రామంలోని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వరగలి మూగ శంకరయ్య, తమ్మినపట్నం కోట సతీష్ యాదవ్, మోమిడి వెంకటకృష్ణయ్య, బూదనం శ్రీనివాసులురెడ్డి, మోమిడి జాకిర్ తదితరులు పరామర్శించారు. వెంకటేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకొవాలని ఆకాక్షించారు.

మేరీ వృద్ధాశ్రమంలో సుశాంత్ కృష్ణ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో మేరీ వృద్ధాశ్రమం నందు ఆదివారం పెళ్లకూరు మండలం ఆర్లమాల గ్రామానికి చెందిన పాలచూరు నరేంద్ర, మంజుల దంపతుల కుమారుడు సుశాంత్ కృష్ణ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. సుశాంత్ కృష్ణ తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు, అనాధలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

అదుపుతప్పి లారీ బోల్తా

విశాలాంధ్ర-చిన్న గొట్టిగల్లు: చిన్న గొట్టిగల్లు మండలం భాకరపేట ఘాట్రోడ్డులో ఆదివారం మధ్యాహ్నం కట్టెల లోడుతో వెళ్తున్న లారీ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తాపడడం జరిగింది. ఈ ఘటనలో డ్రైవర్ క్లీనర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. ప్రమాద ఘటనపై పోలీసు వ్యవస్థ చేస్తున్నారు.

సూళ్లూరుపేటలో రైతాంగ కోర్కెల దినం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సెప్టెంబర్ 1 రైతాంగ" కోర్కెల దినం" సందర్భంగా ఆదివారం సూళ్లూరుపేటలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పతాకాన్ని రైతు వల్లూరు .వెంకట కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, తిరుపతి జిల్లా కన్వీనర్ సి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతే రాజు ,రైతే ఈ దేశానికి వెన్నుముక అనేది పాత మాటని ,ఈ దినం దేశంలో మోసపోవడం తప్ప మోసం చేయడం తెలియని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రైతే అని రైతు పుట్టుకతో అప్పులతో పుడుతున్నాడని, జీవించడం కూడా అప్పులతోనే జీవిస్తున్నాడని, మరణించడం కూడా అప్పులతో మరణిస్తున్నాడని ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వంలో గత 11 సంవత్సరాల కాలంలో ఒక లక్ష 20వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. రైతులు అప్పుల ఊబి నుండి బయట పడాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రుణ విమోచన చట్టం వెంటనే తేవాలని, అదేవిధంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 70 శాతం రైతులు వ్యవసాయంగానే వదిలి బయటకు రావాలనుకుంటున్నారని ఈ మధ్య జరిగిన ఒక సర్వేలో తెలిసింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వి.ప్రభుదాస్ బాలకృష్ణ రమణయ్య రవి రెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ విజన్ గ్లాస్ అందజేత

విశాలాంధ్రతిరుపతి సిటీ: పాస్ మనోవికాస్ ఆధ్వర్యం లో విజన్ ఎయిడ్ ఫౌండే షన్ సొసైటీ నిర్వాహకులు అంధ విద్యార్థి ఏడుకొండలు కు స్మార్ట్ విజన్ గ్లాస్ అందజేశారు. పైచదువులు చదువుకోవడానికి ఈ విజన్ గ్లాస్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాస్ మనోవికాస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, బాలాజీ కిరణ్, సత్య హేమంత్, వి.బాలాజీ, కిరణ్, తేజవతి, శ్రీదేవి బాలాజీ పాల్గొని ఏడుకొండలుకు అభినందనలు తెలిపారు.

సీపీఎస్ వెంటనే రద్దు చేయాలి: ఎస్టియు

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్టియు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జగన్నాథం తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమానికి మాజీ శాసన మండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పక్షపాతి ప్రభుత్వంగా వ్యవహరించాలంటే వెంటనే సిపీఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.ధనంజయ నాయుడు, అధ్యక్షులు రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి డివిజన్ కన్వీనర్ సి.వాసు, మంచినీళ్ళ వెంకటరమణ, జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి దేవేంద్ర పెరిమిడి, రాష్ట్ర నాయకులు యువశ్రీ మురళి, మురళి, రామాంజనేయులు, మహేశ్వర రెడ్డి, రమణా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రేణుకా దేవి, ద్రాక్షయని, మునికృష్ణ, రమేష్, ముని శేఖర్, బాలాజీ,హరి, ముని రత్నం, హరిబాబు, రాజు రామచంద్రన్, కృష్ణయ్య, ఫణి, మల్లి, మహేష్, అనిల్ కుమార్, సూర్య ప్రకాష్, నరసింహులు పాల్గొన్నారు.

పాకాల వాసి సాకం కృష్ణమూర్తికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం ఈ పాలగుట్టపల్లి గ్రామపంచాయతీ వరదప్ప నాయుడు పేట నివాసి,ప్రముఖ సామాజిక సేవకులు సాకం కృష్ణమూర్తికి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి ఆద్వర్యం లో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు కర్ణాటక, హొసూర్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. గత 25 సంవత్సరము లుగా రియల్స్ స్వచ్ఛంద సంస్థ తరపున తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గానూ సాకం కృష్ణమూర్తికి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఏపిటిఎఫ్-1938 ఆధ్వర్యంలో నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబు మాట్లాడుతూ అన్యాయమైన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి అందరికి ఆమోదయోగ్యమైన పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. తిరుపతి ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగికి భద్రత లేకపోవడం అన్యాయమన్నారు. గూడూరు మండల అధ్యక్షులు ఆ. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ కంటే తక్కువ వచ్చే నూతన పెన్షన్ విధానానికి స్వస్తి పలకాలన్నారు అనంతరం.ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ వరల్డ్ బ్యాంకు షరతులకు తలొగ్గి 35 ఏళ్ళు ప్రజలకు సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగి కి ఇచ్చే పెన్షన్‌ను షేర్ మార్కెట్‌తో అనుసంధానించడం చాలా అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల్ అధ్యక్షులు చంద్రశేఖర్, శివప్రసాద్, కోటేశ్వరరావు, మురళి, లోకానాథం, చంద్రశేఖర్, బెంజమిన్ పాల్గొన్నారు.

నూతన బస్సు సర్వీసులును ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

ఆర్టీసీ బస్సు స్వయంగా నడిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆదివారం రెండు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో తిరుపతి నుండి పాకాల మీదుగా బెంగళూరు, తిరుపతి నుండి పాకాల మీదుగా కాణిపాకం వరకు వెళ్లే రెండు ఆర్టీసీ బస్సులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ప్రారంభించారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు టికెట్ తీసుకుని బస్సు ఎక్కారు. పులివర్తి నాని స్వయంగా ఆర్టీసీ బస్సు నడుపుతూ అటు ఉద్యోగులలో, ఇటు కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాణిపాకం బ్రహ్మోత్సవాలు 7వ తేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఒక అలా రైల్వే జంక్షన్ కావడంతో సుదూర ప్రాంతాల నుండి రైలులో వచ్చే భక్తులు కాణిపాకం పుణ్యక్షేత్రానికి నిత్యం అధిక సంఖ్యలో భక్తులు వెళ్లి వస్తారన్నారు.బెంగళూరుకి పాకాల నుంచి బస్సు సౌకర్యం లేనందున ప్రజల కోరిక మేరకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక ప్రజా సమస్యలను తెలుసుకున్నానని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నానని తెలిపారు. గుంతలమయంగా మారిన ప్రధాన రహదారుల వలన వాహనాలపై వెళుతున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురై ఎంతోమంది గాయాల పాలవుతున్నారని. మరి కొందరు మృత్యువాత పడ్డారన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి కొత్తగా రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, టిడిపి నాయకులు వలపుల దశరథ నాయుడు, సిఆర్ రాజన్. నాగరాజు నాయుడు, ఫల్గుణ కుమార్, చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, తిరుపతి జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్, సుభాషిణి, ఆర్టీసీ అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చెట్లు నాటి క్లీన్ ఆంధ్రా గ్రీన్ ఆంధ్రగా చేద్దాం

విశాలాంధ్ర-చంద్రగిరి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా విరివిగా మొక్కలు నాటి ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఆంధ్రా-గ్రీన్ ఆంధ్రగా తయారు చేద్దామని జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజును పునస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మనం నాటే మొక్క మరో తరానికి శ్రీరామరక్ష కావాలని పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా విశేషంగా మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొక్కలను సరఫరా చేసినట్లు తెలిపారు. గతంలో ఏ అటవీశాఖ మంత్రి ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేకపోవడం విచారకరమన్నారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి ప్రేమికులు పర్యావరణ పరిరక్షకులు ఈ కార్యక్రమాన్ని ఆనందంగా చేసుకుందామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా డెంగ్యూ సిఓపిడి వ్యాధులు కంటి వ్యాధులు చర్మవ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యకరంగా జీవించవచ్చు అన్నారు. ఒక్కొక్క చెట్టు ఐదు సంవత్సరాల కాలం నుండి 2500 సంవత్సరాల వరకు సజీవంగా ఉండి మనకు కావాల్సిన ప్రాణ వాయువైన ఆక్సిజన్ అందిస్తుందన్నారు. నరకటం సులభం పెంచటం కష్టం అయినా చెట్లు నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ బృహత్కర కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఒక్కొక్కరు కనీసం మూడు చెట్లు నాటి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సందడిగా ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ డే వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఐదవ వార్షికోత్సవం ఆదివారం తిరుపతి రీజియన్ ఆధ్వర్యంలో తిలక్ రోడ్డు బ్రాంచ్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తిరుపతి జిల్లా నుంచి ఎస్బిఐ అవార్డు స్టాఫ్ 250 మందికి పైగా హాజరు అయ్యారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, డీజీఎస్ కేవీఎస్ఎన్ మూర్తి, ఏజీఎస్ గిరిధర్, రీజినల్ సెక్రటరీ శ్రీకాంత్, స్టాఫ్ సొసైటీ ప్రెసిడెంట్ సురేష్ హాజరు అయ్యారు. డీజీఎస్ కేవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ యూనియన్ సాధించిన విజయాలు మెంబెర్స్ వెల్ఫేర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టాఫ్ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

వెదురుపట్టులో ఘనంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని వెదురు పట్టు గ్రామంలో ఆదివారం ఘనంగా గంగమ్మ జాతరను ఏర్పాటు చేశారు. గ్రామ సమీపంలో నూతనంగా శ్రీ గంగమ్మ దేవాలయాన్ని ఏర్పాటు చేసి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా జాతరను ఏర్పాటు చేశారు. ఈ జాతర చూడటానికి చుట్టుపక్క గ్రామస్తులు, సుదీరా ప్రాంతాల్లో ఉన్న బంధువులు వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకుని మొక్కుబళ్లను తీర్చుకున్నారు. గ్రామం అంతా కోలహారంగా ఆటలపాట్లతో వాతావరణంతో నిండిపోయింది. ఉదయం నుండి ఊరంతా కుటుంబ సభ్యులతో గంగమ్మకు పొంగల్ లను పెట్టి అన్నదానం ఏర్పాటు చేశారు.

3న గంగాభవాని కుంభాభిషేకానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణ సమీపంలోని గ్రామ దేవత తాళమ్మ అమ్మవారి దేవస్థానంలో గంగాభవాని నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. కుంభాభిషేకానికి ఏర్పాట్లు మమరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తిరకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ గంగాభవాని అమ్మవారి ఆలయం మారు బోయిన సుబ్బారావు దాతృత్వంతో పునర్ నిర్మించడం జరిగిందని ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు కుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు, చెంచయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు తన మేధోశక్తితో ఆంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆదివారం తెలుగు తమ్ముళ్లు సురా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, ఊట్ల సురేందర్ నాయుడు, కంకణాల రజినీకాంత్, ఆముదాల తులసీరామ్, కరాటే చంద్ర, మన్యం శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి సుగుణమ్మ మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సీఎంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడు దశాబ్దాలు పూర్తి చేసుకోవడం తెలుగుజాతి గర్వించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్నో బృహత్తర పథకాలను రాష్ట్ర ప్రజలకు ఇచ్చి ప్రజలు సుభిక్షంగా ఉండేలా పాలన కొనసాగించారని కొనియాడారు. చంద్రబాబు నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఓ అధ్యాయమన్నారు. 74 ఏళ్ల వయసులో ఓ యువకుడిగా, పని రాక్షసుడిగా, రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని తెలిపారు. కూటమి పాలనతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నడుం బిగించారన్నారు. ఇటువంటి సీఎం వెతికినా దొరకని అభివర్ణించారు.

యుబిఐతో టొయోటా కిర్లోస్కర్ ఒప్పందం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: వినూత్న పరిష్కారాల ద్వారా వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడంతో పాటుగా కారు యాజమాన్య అనుభవాలను క్రమబద్ధీకరించాలనే తమ నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం), వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుందని బిజినెస్ హెడ్ శబరి మనోహర్ తెలిపారు. ఓ ప్రైవేటు హోటల్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90% వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80% నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తారని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, "అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటిగా, టయోటా కిర్లోస్కర్ మోటర్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ఆనందంగా ఉంది. మా డిజిటలైజ్డ్ లోన్ విధానాలు అత్యంత సులభంగా కొత్త టొయోటా వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను అనుమతిస్తాయన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల బ్లాక్ డే సదస్సు విజయవంతం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: సీపీఎస్ ఉద్యోగుల బ్లాక్ డే/సీపీఎస్ ఉద్యోగుల సదస్సు విజయవంతం అయినట్లు ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. విజయవాడ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన బ్లాక్ డే సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పెద్దలు సీపీఎస్ రద్దు అని జీపీఎస్ తెచ్చారని, సకాలంలో ఒక్క డీఏ కూడా ఇవ్వలేదన్నారు. మెరుగైన పీఆర్సీ పేరుతో రివర్స్ పీఆర్సీ బలవంతంగా రుద్దారని, ఉద్యోగుల ఫ్రెండ్లీ అని అరెస్టులు, కేసులు పెట్టారని, ప్రశ్నించిన ప్రతి గొంతుకను అధికారంతో, అధికారులతో అరాచకానికి ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ అనే మరొక్క కొత్త పెన్షన్ విధానం తీసుకొచ్చిందని, ఉద్యోగులకు ఈ సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ అవసరం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 లక్షల మంది ఉద్యోగులు కోరుకునేది పాత పెన్షన్ మాత్రమే అని తెలిపారు. సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ ను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ పఠాన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, సభ్యులు మణికంఠ, సునీల్ కుమార్ యాదవ్, తేజస్విని, కొప్పర్తి శివ, ఈశ్వర్ నాయక్, ఉమా, గుణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక ఉపాధి శిక్షణ, జాబ్ మేళా

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: చిత్తూరు /తిరుపతి జిల్లాలోని దివ్యాంగులకు డ్రీమ్ ఫౌండేషన్ ద్వారా తిరుపతిలో శిక్షణా కేంద్రాన్ని స్థాపించి అందులో వివిధ రకాల కోర్సులలో వారికి ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బీపీఓ, కంప్యూటర్ అసిస్టెంట్, డీటీపీ, మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, హోటల్ మేనేజ్‌మెంట్, ఈ కామర్స్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ, టైపింగ్, పర్సనల్ డెవలప్మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. శిక్షణకు 10వ తరగతి పాస్/ఫెయిల్ ఆ పైన చదువు, 18 నుంచి 32 ఏళ్లలోపు వారై ఉండాలని, 40 శాతం వికలత్వంతో సదరం సర్టిఫికేట్‌తో సెప్టెంబర్ 4వ తేదీ తిరుపతిలోని రాస్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించింది.

నేడు గూడూరులో 700వ నవావరణ హోమం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న సి ఆర్ రెడ్డి కళ్యాణ మండపంలో వెదురుపాక విజయ దుర్గ పిఠాధిపతులు గాడ్ దివ్య ఆశీస్సులతో 700 వ మహా నవావరణ హోమం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు మమ్మురంగా సాగుతున్నాయనీ నిర్వాహకులు కోట సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక శాంతి కొరకు అనేక ప్రాంతాల్లో 699 నవావరణ హోమాలు పూర్తి చేశామని 700 హోమం సోమవారం సిఆర్ రెడ్డి కళ్యాణమండపంలో 21 హోమ గుండాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

తెలుగుజాతి అభివృద్ధి ప్రదాత సిబియన్

- డాక్టర్ యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుజాతి ఆత్మగౌరవ పరిరక్షణకు నడుం బిగించి, తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చిన స్వర్గీయ యన్టీఆర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుజాతి అభివృద్ధి ప్రదాత అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పదమూడవ యూనిట్ ఇన్చార్జి నెమళ్ళూరు బుజ్జి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసి నేటికి ఇరవై తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని, ముప్పైవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యంలో స్థానిక యన్టీఆర్ నగర్ కూడలిలో సిబియన్ చిత్రపటాన్ని ఉంచి, ఆయన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను ప్రజలకు వివరించి ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనా వ్యవస్థలను గాడిలో పెట్టి, 'సంక్షేమం - అభివృద్ధి' అనేటివి బండికి కట్టిన జోడెద్దుల లాగా పరిగెత్తించి, పరిశ్రమల స్థాపనలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్' నుండి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తూనే సంక్షేమ రంగానికి సమప్రాధాన్యత ఇస్తున్న చంద్రబాబు నాయుడు నిజమైన అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన తొలినాళ్ళలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అనేక సంస్కరణలలో భాగంగా శ్రమ దానం, ఆకస్మిక తనిఖీ, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి వంటి కార్యక్రమాలు ఆయనను ప్రజలకు చేరువచేసి ప్రజా ముఖ్యమంత్రిగా గుర్తింపు తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు గుర్తు చేసుకున్నారు. తమ ప్రాంతాన్ని తామే అభివృద్ధి చేసుకోవాలనే సామాజిక బాధ్యతను ప్రతీ ఒక్కరిలో కలిగించి, 'జన్మ భూమి' అనే వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రారంభించి ముందుకు నడిపిన గొప్ప సామాజిక వేత్త, దార్శనికుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఉమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల శేఖర్, చెంబేటి బాలయ్య, సులేమాన్, శివ, తేజ, కోటయ్య, రమేష్, సుబ్రమణ్యం, ప్రసాద్, గోపి, లోకేష్, సుధాకర్, ముని, సురేష్, దాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే జిమ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రాంగణంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అన్నారు. ఈ జిమ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన తాళ్లూరి ప్రసాద్ నాయుడినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో చంద్రబాబు, బాలయ్య పేరిట ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30 వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా, ప్రముఖ సినీ నటులు నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ జీవితం 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వారికి అన్ని విధాల శ్రేయస్సు కలగాలని రాష్ట్ర అధికార ప్రతిదీ రెడ్డివారి గురువారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని స్వయంభు సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో అంబిల్లి స్వామి ద్వారా చంద్రబాబు, బాలయ్య పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున అక్కడ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 1995లో చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద పీట వేసి విజన్ 2020 లక్ష్యంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించేదాంట్లో భాగంగా సైబరాబాద్ అనే నగరాన్ని నిర్మించి పెద్ద ఎత్తున సంపద సృష్టించి యువతకు ఐటి ఉద్యోగాలు కల్పించి ముందుకు తీసుకుపోవడం జరిగిందన్నారు. అదేవిధంగా వారు అతిపిన్న వయసులో 28 సంవత్సరాలకు శాసనసభ్యుడిగా ఉమ్మడి రాష్ట్రంలో 30 ఏళ్లకు మంత్రిగా, 45 సంవత్సరాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం 74 సంవత్సరాల వయసులో ఒక సైకో పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో దెబ్బతిన్న వ్యవస్థల్ని సరిచేస్తూ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి అమరావతి సృష్టికర్తగా, పోలవరం నిర్మాణకర్తగా పేద ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని సమభాగాలలో అందిస్తూ ముందుకు పోతున్నటువంటి ఒక దార్శనికుడు చంద్రబాబు అన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్‌లో నిరంతరం 74 సంవత్సరాల వయసులో 18 గంటల పాటు సుదీర్ఘంగా కష్టపడి ఒకపక్క పెట్టుబడులు తీసుకొస్తూ ఉద్యోగాలు సృష్టిస్తూ లక్ష్యంగా పెట్టుకుని ఒకపక్క సంక్షేమానికి పేద ప్రజలకు పెన్షన్ రూపంలో మూడు నెలల కాలంలో పదివేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టినటువంటి మహా నేత చంద్రబాబు నాయుడు అని గురువారెడ్డి అన్నారు. అటువంటి మహానేతకు 29 సంవత్సరాల పూర్తయి 30వ సంవత్సరం అడుగు పెడుతున్న చంద్రబాబునాయుడుకి మీరందరూ ఆశీస్సులు అందించి ఆ యొక్క సుబ్రమణ్య స్వామి దీవెనలు అందించి పది కాలాలపాటు మనకోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం ముందుకు తీసుకుపోయే నేతని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యువ పురుషుడు అయినటువంటి నందమూరి తారకరామారావు బిడ్డ తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరణీయమైన స్థానం పొందిన ప్రముఖ సినీనటులు లెజెండ్ డిక్టేటర్ నరసింహనాయుడు, సమరసింహారెడ్డి, ముద్దుల మామయ్య, మువ్వగోపాలుడు, మంగమ్మగారి మనవడు, గౌతమీపుత్ర శాతకర్ణి, శ్రీరామరాజ్యం లాంటి ఎన్నో చారిత్రాత్మకమైన సినిమాల్లో నటించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఒక ప్రత్యేక స్థానం పొందినటువంటి గొప్ప నటుడు నందమూరి బాలకృష్ణ 50 వసంతాల సినీ జీవితాన్ని పూర్తిచేసుకున్నారని, అదేవిధంగా ప్రజాసేవ పరమార్ధంగా భావించి హిందూపురం శాసనసభ్యుడిగాక మూడుసార్లు ఎన్నికై అక్కడ అభివృద్ధి సంక్షేమాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నటువంటి మంచి మనిషి బాలకృష్ణ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్యాన్సర్ జబ్బు నుండి పేద ప్రజలు విముక్తి కలిగించడం కోసం బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చైర్మన్ గా ఉంటూ మంచి వైద్యాన్ని తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు అందిస్తూ సేవా మార్గాన్ని కొనసాగిస్తూ నందమూరి తారక రామారావు ఆశయాలను, చంద్రబాబు నాయుడు మార్గదర్శకములో ముందుకు కొనసాగిస్తున్న బాలకృష్ణకి మీరు పెద్ద ఎత్తున ఆశీస్సులు అందించి నిండు నూరేళ్లు వారి సినీ జీవితం ఇంకా బాగా ఉండాలని ఆ యొక్క సుబ్రహ్మణ్యస్వామి దీవెనలు ఇరువురికి ఉండి ఈ రాష్ట్రం కోసం పాటుపడుతున్న వారికి అన్ని విధాల శ్రేయస్సు కలగాలని మీరందరూ ఆశీస్సులు అందజేయాలని గురువారెడ్డి కోరారు. అనంతరం బాబు, బాలయ్య పేరు మీద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూజారులు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతినాయుడు, దశరదాచారులను ఆశీర్వదించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.నాగేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునిరాజు యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, శ్రీకాళహస్తి మండల బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు మంగారెడ్డి, బత్తు యాదవ్, మురళి యాదవ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో స.హ.చట్టంకు తూట్లు..?!

-బోగస్ రికార్డులు ఫోర్జరీ -ఫిర్యాదులు అందినా స్పందించని అధికారులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: సమాచార హక్కు చట్టం 2005 కు తూట్లు...ప్రజాస్వామ్యం లో కీలకమైన చట్టం ను కూడా ఫోర్జరీలు చేసి అభాసుపాలు చేస్తున్న దుస్థితి. ప్రభుత్వ యంత్రాంగాల అధీనం లో ఉండే సమాచారాన్ని ప్రతి పౌరుడు ఒక హక్కులా పొందేందుకు, అలాగే జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందడానికి రూపొందించిన స.హ చట్టం ను దళారీ వ్యవస్థ తనచేతిలోకి తీసుకుని సామాన్యులను ఇబ్బంది పెట్టడమే కాకుండా చట్టాన్ని తప్పు దారి పట్టిస్తున్న వైనాలు వెదురుకుప్పం లో కోకొల్లలు.అసలేం జరిగిందంటే... మండలం లోని తహసీల్దార్ కార్యాలయం పరిధిలో వుండే ఇంటి పట్టాలు,చిన్నకారు రైతు,డీ నమూనా లాంటి దస్త్రాలు సమాచారహక్కు చట్టం ద్వారా పొందినట్లు కొందరు ప్రయివేటు వ్యక్తులు నకిలీ రికార్డులు స్వయంగా సృష్టించుకుని అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.తహసీల్దార్ కార్యాలయంలో లేని రికార్డుల ను,రెవెన్యూ అధికారుల ద్వారా సమాచారం పొందినట్లు తమకు తామే ఫోర్జరీ లకు పాల్పడి చట్టాన్ని అభాసుపాలు చేసిన ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెబుతున్నారు.సమాచారహక్కు చట్టం ను పక్కదారి పట్టించడమే కాకుండా సామాన్యుల ఆస్తులను కబ్జా చేస్తున్నారని వాపోతున్నారు.ఈ రకమైన ఫోర్జరీ చేస్తున్న కేటుగాళ్ళు పై యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కించడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సమాచారం హక్కు చట్టంను ఉపయోగించి ఎందరో సామాన్యులకు ఇబ్బందు లకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఇదే విషయమై తహసీల్దార్ రమేష్ బాబు వివరణ కోరగా తహసీల్దార్ కార్యాలయం కు ప్రమేయం లేకుండా సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం పొందినట్లు రికార్డులు సృష్టించుకున్న విషయం మా దృష్టికి వచ్చింది.జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు కూడా ఉన్నాయి.పరిశీలించి ఎవరైతే చట్టాన్ని తప్పుదారి పట్టించి మానిప్లేట్ చేశారో వారిపై కేసునమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

శ్రీరామ భజన మందిర

నిర్మాణాన్ని అడ్డుకోవడం తగదు

- రికార్డులు దొరికితే అసలు కథ బయటపడుతుంది
- కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి
- కాలూరు ఆలయ నిర్మాణం వివాదంపై శ్రీరాముని భక్తులు డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ కాలూరు గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరామ భజన మందిర నిర్మాణాన్ని అడ్డుకోవడం తగదని కాలూరు గ్రామ భక్తురాలు చాముండేశ్వరి అన్నారు.ఆలయం వద్ద ఆదివారం ఆమె కాలూరు గ్రామ మహిళలతో కలిసి మాట్లాడుతూ.. 70 ఏళ్ల చరిత్ర ఉన్న గ్రామంలో శిథిలమైన రామాలయాన్ని పున:నిర్మిస్తుండగా అడ్డుపడడం సరికాదన్నారు.ఆలయ నిర్మాణానికి అడ్డుపడితే పుట్టగతులు ఉండవు.దేవాదాయశాఖ నిబంధనల మేరకు గ్రామస్తులు అందరూ కలిసి మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ను బ్యాంకులో డిపాజిట్ చేసి మరీ దేవదాయశాఖకు చూపించినట్లు చెప్పారు.కమిషనర్ ప్రత్యేక చొరవతో నిధులు విడుదల అయి రామాలయం నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోందని,అయితే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గుడికి పక్కన ఉన్న టీడీపీ కార్యకర్త ఒకరు గుడి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భూమి పూజ సమయంలో చింతకాయల జయమ్మ అనే మహిళ ఆ స్థలం తమకు పూర్వీకులు ఇచ్చారంటూ అడ్డుకున్నట్లు చెప్పారు. తానేమీ సంపన్నురాలిని కాదని,తనకు ఉన్నదానిలో ఆలయంలో పూజలు చేస్తున్నట్లు చాముండేశ్వరి చెప్పారు. గ్రామ చరిత్ర గురించి ఆరా తీయడంతో అసలు విషయం బయటపడిందని, సి.మల్లవరం ఇనాముదారి గ్రామమని, రికార్డులు ఉన్నాయని,అవి తన చేతికి ఇంకా రాలేదని అన్నారు.పూర్తి రికార్డులు దొరికితే అసలు చరిత్ర బయట పడుతుందన్నారు. సమస్య గురించి గతంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ భారతీ దేవిని కలిసి వివరించినట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్,జిల్లా,రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ దుష్యంత్ రెడ్డిని కలిసి ఆలయ నిర్మాణం గురించి తెలియజేసినట్లు తెలిపారు.వృద్ధురాలు చింతకాయల జయమ్మను అడ్డుపెట్టుకుని చింతకాయల సుబ్రహ్మణ్యం, చింతకాయల రమాదేవి ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుంటూ గ్రామస్తుల మీద దాడికి యత్నించారని మండిపడ్డారు.పవిత్రమైన కార్యం చేస్తున్నప్పుడు వివాదాలు ఎందుకని తాను సైలెంట్గా ఉన్నానని,కానీ తనపై దాడి చేశారని,మహిళనని చూడకుండా ఒంటిపై ఉన్న వస్త్రాలు చించివేశారని,జుట్టు లాగారని ఆవేదన వ్యక్తం చేశారు.

క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

ఏడిఏ అనిత

విశాలాంధ్ర - దొరవారిసత్రం : రాయితీ విత్తనాలు పంపిణీలో పక్షపాతం అనే వార్త విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో ఆదివారం ప్రచురితం అయిన విషయం తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన సూళ్లూరుపేట వ్యవసాయ సంచాలకులు అనిత స్పందించారు.దొరవారి సత్రం మండల పరిధిలో ఉన్న సచివాలయంలో పంపిణీ చేసిన పచ్చి రొట్టె విత్తనాల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎవరైనా అవకతవకలకు పాల్పడి ఉంటే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలిరెడ్డి పాలెం, తల్లంపాడు రైతు సేవా కేంద్రాలకు పూర్తిగా పచ్చిరొట్ల విత్తనాలు పంపిణీ చేయలేదు. ప్రభుత్వం నుండి రావాల్సిన మోతాదులో విత్తనాలు అందలేదన్నారు. రెండు మూడు రోజుల్లో పెసర, జీలుగా, జనుము, తదితరుల రకాల మిశ్రమతో కూడిన విత్తనాల కిట్లు వస్తాయన్నారు.ఈ కిట్లు వస్తే ఈ రెండు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతులు అందిస్తామన్నారు.

కనుమదారిలో కర్రల లారీ బోల్తా

చెల్లాచెదురైన కర్రలు

విశాలాంధ్ర - చంద్రగిరి: భాకరాపేట కనుమ రహదారిలో ఆదివారం మధ్యాహ్నం అదుపుతప్పి కర్రలు లోడ్డుతో వెళుతున్న లారీ బోల్తా పడింది. రాయచోటి వైపు నుంచి తిరుపతికి జామాయిల్ కర్రలు లోడ్డుతో వెళుతూ భాకరాపేట కనుమ రహదారిలోని ప్రధాన మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో రాజంపేటకు చెందిన లారీ క్లీనర్ నరసింహులు 52 సంవత్సరాలు గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న చంద్రగిరి పోలీసులు రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న కర్రలను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. లారీ డ్రైవర్ అతివేగమే ఈ ప్రమాదానికి కారణం గా భావిస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు కలెక్టరేట్ లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

రాజీవ్ నగర్ లో జరిగే విచారణకు హాజరు కండి

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ జరిగిన అక్రమాలపై సోమవారం జరగనున్న విచారణకు బాధితులు హాజరు కావాలని శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన భూ అక్రమాలపై రెవిన్యూ శాఖ వారిచే విచారణ చేయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆక్రమణకు గురైన స్థలాలను కబ్జా కోరల నుంచి విడిపించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈ విచారణకు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన కోరుకున్నారు. బాధితులు ఎవరూ భయపడకుండా వైసీపీ ద్వారా నష్టపోయిన వారందరూ తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. విచారణలో ఎటువంటి రాజకీయ ప్రమేయాలు,ఒత్తిళ్లు ఉండవన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సోమవారం చిత్తూరు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చిత్తూరు జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలకు, జూనియర్ కళాశాల కు ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ముక్కంటి సేవలో పద్మశ్రీ రవి పిళ్ళై

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆర్.పి. గ్రూప్ చైర్మన్ పద్మశ్రీ రవి పిళ్ళై ఆదివారం ముక్కంటిని దర్శించు కున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసిన పద్మశ్రీ రవి పిళ్ళైకి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికినారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. తదనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలుకగా స్వామి వారి తీర్థ ప్రసాదము లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ రాజులు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రూరల్ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు అమర్నాథ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి పుణ్యం ఢిల్లీ కుమార్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ రాజు, చందు రాయల్, సజ్జా హరీష్, చైతన్య, రవి రాయల్, గిరిధర్ సాయి, కుమార్, శ్రీధర్, ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో

రూపుదిద్దుకుంటున్న తిరుపతి విమానాశ్రయం

విశాలాంధ్ర - రేణిగుంట: అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న తిరుపతి విమానాశ్రయానికి మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ప్రత్యేక విమానం సౌదీ అరేబియాలోని బెహరిన్ విమానాశ్రయం నుండి బయలు దేరి ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి ల్యాండ్ అయినది. భారతీయ విమానాశ్రయ అధికారులు ప్రత్యేక విమానంలో వచ్చిన వారికి అవే నేషన్ అండ్, ఇమిగ్రేషన్, పూర్తి చేసి సహాయ సహకారాలు అందించారు. బెహరిన్ నుండి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త పద్మశ్రీ డాక్టర్ రావి పిళ్ళైకు రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్ మరియు టీడీపీ నాయకులు ఉన్నారు.అతి త్వరలో అంతర్జాతీయ విమానాలను తిరుపతి విమానాశ్రయంలో ప్రయాణికులతో ప్రారంభిస్తామని ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు.

నేడు గోవర్ధనగిరిలో శ్రీకృష్ణుడి ఊరేగింపు

విశాలాంధ్ర - పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కొలువైన శ్రీ కృష్ణ భజన మందిరం ఆలయం లో కృష్ణాష్టమి వేడుకలో భాగంగా నేడు స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా జరుగనుంది. స్వామి వారికి 8 రోజులు పాటు భక్తులచే ఉభయం, విశేష పూజలు పూజలు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఉదయం గోపూజ,సాయంత్రం స్వామి వార్ల కళ్యాణం, రాత్రి శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ కృష్ణుడి ఊరేగింపు నిర్వహించ నున్నారు.భక్తులు పాల్గొని శ్రీకృష్ణుడి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.